ద్వారా దండెత్తింది. మా.వి.వే. భావసారూప్యత గల మిత్ర సంఘాలతో కదం కలిపి 'వాస్తు మౌఢ్యం'పై పోరాడింది. స్వచ్ఛంద రక్తదానం, ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ మా.వి.వే. మానవతా ప్రచారంలో భాగమయ్యాయి. 'స్వేచ్ఛాలోచన' పత్రిక మా.వి.వే. ఆశయ ప్రచార దీపికగా నిలిచింది.

కంప్యూటర్ విప్లవయుగంలో జీవిస్తున్నప్పటికీ, పాతకాలపు రోతభావజాలం జనాన్ని వీడడం లేదు. మతఛాందస మారణహోమం చల్లారటం లేదు. మానవీయ విలువల పతనం ఆగటం లేదు. పదికాలాలపాటు మనిషి జీవితాన్ని పచ్చగా వుంచగల్గే ప్రకృతి కొందరు స్వార్థపరుల వికృతికి బలవుతోంది. బాబాలు, స్వామీజీల వంటి అవతార పురుషులు సమాజానికి చీడగా మారారు. కులం కుమ్ములాటలు, సాటి మనిషిని నీచంగా చూసే అస్పృశ్యత నేటికీ తొలగలేదు. బాలల, మహిళల హక్కులు ఇంకా అందని మ్రానిపండ్లలాగే వున్నాయి. ప్రజాస్వామ్య ముసుగులో అవినీతి, రాచరిక ధోరణులు రాజ్యమేలుతున్నాయి. లౌకికవాదం దారితప్పి మతతత్వానికి పెద్దపీట వేస్తోంది. ఇలాంటి పరిస్థితులే సమాజానికి మా.వి.వే. అవసరాన్ని కల్పిస్తున్నాయి.

గత మూడేళ్ళ కాలంలో, ప్రజల నుండి లభించిన ప్రోత్సాహాన్ని గుర్తిస్తూ, తన భవిష్య కార్యాచరణను చిత్రించుకోవడానికి మా.వి.వే. 2వ రాష్ట్రమహాసభలను ఇవుడు జరుపుకోబోతున్నది. ఈ సభలకు భావసారూప్యత గల నాస్తిక, హేతువాద, మానవవాద, సైన్సువాద సంస్థల నుండి విదేశీయ, స్వదేశీయ ప్రతినిధులు కూడా పలువురు వక్తలుగా విచ్చేస్తున్నారు. తమ దేశాల్లోని, రాష్ట్రాల్లోని ఉద్యమ విశేషాలను ముచ్చటించబోతున్నారు. ఉద్యమాల గనిగా పేరుబడిన గోదావరిఖని ఈ సందర్భానికి వేదిక కావడం మరో విశేషం.

ఈ సభలకు కుటుంబాలతో తరలి రావాలని మానవ వికాస వేదిక మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నది. తన ప్రగతికి అవసరమైన సూచనలను, యోచనలను అందించమని కోరుతున్నది. విశేష రీతిలో జరిగే ఈ సభల నిర్వహణకు మీ వంతు ఆర్థిక సహాయాన్ని కూడా మా సంస్థ కార్యకర్తలకు అందించమని అభ్యర్థిస్తున్నది. ఆన్‌లైన్ ద్వారా పంపగోరితే "ఆంధ్రా బ్యాంక్ కోడ్ నెం : 1045, అకౌంట్ నెం : 14657"గా వున్న మా.వి.వే. ఖాతాకు నేరుగా మీ విరాళాన్ని పంపవచ్చు.

నూతన ఆలోచనలే నూతన సమాజాన్ని ఆవిష్కరిస్తాయి. స్వేచ్ఛ, సమానత, సోదరభావం, సమన్యాయం వెల్లివిరిసే ఆ నూతన సమాజ నిర్మాణ కృషిలో భాగంగా జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా సవినయంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**- రాష్ట్ర మహాసభల నిర్వహణ కమిటీ**

**తేదీ : 11-11-2007** **మానవ వికాస వేదిక**

---

వివరాలకు : ఎన్.విక్రమ్ (9394753743), బి.సాంబశివరావు (9440608303)
ఎమ్.ఎన్.గుప్తా (9290929584), ఎస్.వెంకటస్వామి (9247750980)